TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 33 | ఆదివారం, మే 12, 2024 | కంప్లిమెంటరీ కాపీ | పేజీలు : 4



## ఓటింగ్‌లోనూ.. వారే ముందు

- దేశంలో మహిళా ఓటర్లదే పెద్ద సంఖ్య..!
- ప్రతి ఎన్నికల్లోనూ వారే కీలకం...

2లో...

న్యూఢిల్లీ,మే11 : లోక్ సభ ఎన్నికల్లో మహిళ ఓటర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఓట్ల శాతంలోనూ వారే అత్యధికంగా ఉన్నారు. అలాగే ఓట్లు వేయడంలోనూ మహిళలే ముందుంటున్నారు. ఇటీవల జరిగిన మూడు దఫాల్లోనూ మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటేశారు. అలాగే పురుషుల కన్నా ఓటింగ్ శాతం అతివలదే నమోదవుతోంది. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో మహిళల ఓటింగ్ శాతం 0.16 ఎక్కువగా ఉంది. ఈ సారి అది మరి ంత పెరిగేందుకు అవకాశం ఉంది. అందుకోసం ప్రధాన రాజకీయ పార్టీలు మహిళల కోసం వరాలు కురిపిస్తున్నాయి.


## ఓటేద్దాం..చలో చలో...



- ఓటేసేందుకు బయలుదేరిన నగరవాసులు
- విజయవాడ హైవేపై వాహనాల రద్దీ
- భారీగా ధరలు పెంచేసిన ప్రైవేట్ ట్రావెలర్స్
- బస్సుల కోసం కిటకిటలాడి బస్టాండ్లు

2లో...

హైదరాబాద్,మే11:
హైదరాబాద్‌లో వివిధ ఉద్యోగాలు, ఉపాధి కోసం వచ్చి స్థిరపడ్డవారు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంతూళ్లకు బయలుదేరారు. శనివారం నుంచి మూడు రోజులు సెలవులు కావడంతో సొంతూళ్లకు వెళ్లారు. దీంతో విజయవాడ హైవే వాహనాలతో రద్దీగా మారింది. మే13న పోలింగ్ కావడం, వరుసగా మూడు రోజులు సెలవులకారణంగా ప్రజలంతా సొంతూళ్ల బాట పట్టారు. వీకెండ్‌తో పాటు సోమవారం పోలింగ్ నేపథ్యంలో తెలుగు ప్రజలు పల్లెలకు వెళ్లేందుకు పెద్ద సంఖ్యలో బస్టాండ్లకు చేరుకుంటున్నారు. ఏపీలో ఓట్ల పండుగ మొదలు కానుంది. ఎన్నికల వేళ అక్కడ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్‌లో స్థిరపడిన ఓటర్లు భారీగా తరలివెళ్తున్నారు. ఉద్యోగ, ఉపాధి కోసం ఇక్కడ ఉండి ఐదేళ్లకోసారి తమకు ఇష్టమైన నాయకున్ని ఎన్నుకునేందుకు ఉత్సాహంగా సొంతూళ్లకు కదులుతున్నారు. ఈ క్రమంలో చాలా మంది ఓటర్లు ప్రత్యేక బస్సులు, రైళ్లలో ఊర్లకు చేరుకుంటుండగా.. ఇంకొందరు తమ సొంత వాహనాల్లోనే స్వస్థలాలకు బయలుదే రారు. దీంతో హైదరాబాద్-విజయవాడ హైవేపై రద్దీ నెలకొంది.



2లో...

### రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి

## వారి రుణం తీర్చుకుంటా

- తాండూరుకు సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసింది: రేవంత్ రెడ్డి
- ప్రాణహిత చేవెళ్లను కేసీఆర్ రద్దు చేశారు
- తెలంగాణ అభివృద్ధి కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలి: సీఎం

తాండూరు, మే, 11 : పంద్రాగస్ట్ నాటికి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి వారి రుణం తీర్చుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరులో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన మాట్లాడుతూ... తాండూరుకు సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అందుకే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టిందని తెలిపారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఈ ప్రాజెక్టును రద్దు చేశారని విమర్శించారు.

### తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై

## కాంగ్రెస్‌వి అబద్ధాలు...



2లో...

- ఏ ముఖ్యమంత్రీ అలా చెప్పరు: కేసీఆర్
- కాంగ్రెస్ చిల్లర రాజకీయాల కోసం అమూల్యమైన సమయాన్ని వృథా చేసిందని విమర్శ

హైదరాబాద్, మే, 11 :
తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ అవాస్తవాలు చెబుతోందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. రాష్ట్రం దివాలా తీసిందని ఏ ముఖ్యమంత్రి కూడా చెప్పరన్నారు. శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాల కోసం అమూల్యమైన సమయాన్ని వృథా చేసిందని విమర్శించారు. నాలుగైదు నెలల కాలంలోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. రాష్ట్రాభివృద్ధిపై కాంగ్రెస్ తక్కువ దృష్టి పెట్టిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన కొత్తలో కరెంట్ కోతలు బాగా ఉండేవన్నారు.

## ఎక్కువ ఎంపిలు గెలిపిస్తే కేసీఆర్‌దే రాజ్యం...

పార్లమెంటులో మన గళం వినిపించాలి • హుజూరాబాద్ ప్రచారంలో కేటీఆర్ పిలుపు



2లో...

కరీంనగర్,మే11:
తెలంగాణ కోసం కొట్లాడేటోళ్లు పార్లమెంటులో ఉండాలని, మన గళం వినిపించాలంటే బిఆర్ఎస్ ఎంపిలు గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరీంనగర్ నుంచి బి. వినోద్‌ను గెలిపిస్తే గట్టిగా కొట్లాడుతాడని అన్నారు. అలాగే బిఆర్ఎస్ ఎంపిలు ఎక్కువమంది గెలిస్తే మళ్లీ కెసిఆర్ రాజ్యం వస్తుందని అన్నారు. ఇప్పుడు పదేండ్ల నిజం కేసీఆర్ పాలన, పదేండ్ల విషం బీజేపీ పాలన.. 150 రోజుల అబద్ధం రేవంత్ రెడ్డి పాలన మధ్య పోటీ జరుగుతోందని కేటీఆర్ అన్నారు. గత పదేండ్లలో బీజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు.



2లో...

### ప్రధాని మోదీ

## ముఖంలో భయం

- ఓటమి భయంలో బీజేపీ నేతలు
- మీడియా సమావేశంలో మంత్రి పొన్నం

కరీంనగర్,మే11:
ఎన్నికల వేళ ప్రధాని నరేంద్ర మోదీ ముఖంలో భయం కనిపిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఓటమి భయంలో బీజేపీ నేతలు ఉన్నారని అన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులతో కలిసి కరీంనగర్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. అర్బన్ టెర్రరిజంపై ప్రధాని వ్యాఖ్యలు సరికాదన్నారు. విభజన హామీలను కేంద్రప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ పార్టీ పని చేస్తోందన్నారు.



2లో...

## కాంగ్రెస్ కొన్ని తప్పులు చేసింది

- వాటిని సరిదిద్దుకుంటాం: రాహుల్
- లక్నోలో చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా చర్చ...!

లక్నో,మే11: కాంగ్రెస్ కొన్ని తప్పులు చేసిందని, వాటిని సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికలు కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీశాయి. త్వరలోనే కాంగ్రెస్ వైఖరి మారుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయాలకు అనుగుణంగా పార్టీలో మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు.



### కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో


## బిఆర్ఎస్‌దే విజయం..

### ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి

హైదరాబాద్,మే11:
కాంగ్రెస్ పార్టీఎన్ని డబ్బులు పంచినా, ఎన్నికుట్రలు, కుతంత్రాలు పన్నినా కంటోన్మెంట్ ఉప ఎన్నికలో విజయం బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితదేనని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్‌రెడ్డి అన్నారు. కంటోన్మెంట్ ఎన్నికలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత గెలుపుకోసం శనివారం మర్రి రాజశేఖర్‌రెడ్డి కంటోన్మెంట్‌లో నివేదితతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం బోయినపల్లి సౌజన్యకాలనీలోని బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో ఉప ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు అనితాప్రభాకర్, నళిని కిరణ్, పాండుయాదవ్, భాగ్యశ్రీ శ్యామ్‌కుమార్, లోకనాథం, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరికృష్ణ, మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, సీనియర్‌నాయకులు ఆకుల హరి, నర్సింహముదిరాజ్,వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళానేతలు, పాల్గొన్నారు.

### మైనర్ బాలిక పెళ్లిని అడ్డుకున్న అధికారులు

## ఆగ్రహంతో బాలిక తల నరికి చంపిన వరుడు...



బెంగళూరు,మే11: నిశ్చితార్థం చేసుకుంటున్న అమ్మాయి మైనర్ బాలిక కావడంతో ప్రభుత్వ అధికారులు నిశ్చితార్థాన్ని అడ్డుకున్నారు. దీనిని జీర్ణించుకోలేకపోయిన వరుడు ఆమెను నరికి చంపాడు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొడుగు జిల్లాలోని సూర్లబ్బి గ్రామానికి చెందిన మీనా (16)తో స్థానికుడైన ప్రకాశ్ (32)కు వివాహం చేయాలని ఇరు కుటుంబాల సభ్యులు నిర్ణయించారు. గురువారం నిశ్చితార్థం జరగాల్సి ఉండగా, బాలికకు ఈ పెళ్లి ఇష్టం లేదు. తనకు ప రిచయం ఉన్నవారి ద్వారా మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారులకు సమాచారం అందించింది.

### ముగిసిన పోస్టల్ బ్యాలెట్..

## ఏపీలో 4.3 లక్షల ఓట్లు

### పోస్టల్ బ్యాలెట్ లో 1.2 లక్షల ఓట్లు సచివాలయ ఉద్యోగులవే - హెూం ఓటింగ్ ఆప్షన్ కింద ఓటు హక్కు వినియోగించుకున్న 28 వేల మంది: ఎన్నికల సంఘం

హైదరాబాద్,మే11: ఆంధ్రప్రదేశ్ లో సోమవారం (ఈ నెల 13) జ రగనున్న అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ముగిసింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ముందస్తుగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈసారి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4.3లక్షల మంది పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్, ఎసెన్షియల్ సర్వీస్ కేటగిరీలో ముందస్తుగా ఓటేశారని ఏపీ ఎన్నికల సంఘం తెలిపింది. 2019 ఎన్నికలతో పోలిస్తే ముందస్తు ఓటింగ్ 3.5 రెట్లు ఎక్కువగా నమోదైందని పేర్కొంది.



### ఆర్‌టీసీ ఉద్యోగులు

## టీషర్ట్, జీన్స్ వేసుకోవద్దు

### ఇకపై డ్యూటీలో టీషర్ట్, జీన్స్ వేసుకోవద్దని ఆర్‌టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాలు

హైదరాబాద్,మే11:
ఆర్టీసీ ఉద్యోగులు డ్యూటీలో టీషర్ట్స్,జీన్ వేసుకోవద్దని టీఎస్ ఆర్‌టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఆర్‌టీసీ డ్రైవర్లు, కండక్టర్లు ఖాకీ యూనిఫామ్ ధరిస్తున్నారు. మిగతా ఉద్యోగులకు డ్రెస్ కోడ్ లేకపోవడంతో క్యాజువల్స్‌లోనే కార్పొరేషన్, డిపోలకు విధులకు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇక నుంచి ఆర్‌టీసీ ఉద్యోగులందరూ డిగ్నిటీగా ఉండేందుకు ఫార్మల్స్, యూనిఫామ్‌లో రావాలని ఎండీ సజ్జనార్ సూచించారు.

### దేశాన్ని కాపాడాలంటే

## మోడీని గెలిపించాలి

కరీంనగర్ ప్రచారంలో బండి సంజయ్



కరీంనగర్,మే11:
ప్రజలు,నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోరాడామని ఎంపీ బండి సంజయ్ అన్నారు. ప్రజల సమస్యలపై తానెప్పుడూ పోరాటానికి ముందున్నాని, ఇకముందు కూడా ఉంటానని అన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు వస్తే అండగా నిలబడ్డామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ అభివృద్ధి చెందాలంటే భాజపాను గెలిపించాలని కోరారు. నరేంద్ర మోదీ మరోసారి ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. దేశం ప్రమాదకర పరిస్థితుల్లో చిక్కుకోకుండా ప్రజలు చూడాలన్నారు. ప్రజల ఓటు రామబాణంగా మారిదిల్లీకి వెళ్లాలన్నారు.సర్జికల్ స్ట్రైక్స్‌ను ఎలా నమ్మాలని రేవంత్ ప్రశ్నిస్తున్నారని.. ఆయన్నుసరిహద్దువద్దకు తీసుకెళ్తే జవాన్లేచెబుతారని వ్యాఖ్యానించారు.సైనికుల త్యాగాలను అభాసుపాలు చేస్తున్నారనిబండి సంజయ్ విమర్శించారు.20 శాతం ఓట్ల కోసం80శాతం హిందువులనుఅవమానిస్తున్న కేసీఆర్‌ను ఓడించి హిందువులుసత్తాచాటాలని కోరారు. కొడుకేమో జై శ్రీరామ్ అనొద్దని అంటాడు.



## రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి వారి రుణం తీర్చుకుంటా: రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా కావాలని అడిగితే కేంద్రం కూడాఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధి కావాలంటే కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలని పేర్కొన్నారు. మే9వ తేదీ నాటికి రైతు భరోసా కింద రూ.7500 కోట్ల నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. మాట ప్రకారం రెండ్రోజుల ముందే మే 6వ తేదీ నాటికి రైతు భరోసా నిధులు విడుదల చేశామన్నారు.

## వర్షాలకు రూ.80 లక్షల నష్టం: ఎస్ఈ

భానుపురి:అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా విద్యుత్తు శాఖకు రూ.80 లక్షల వరకు నష్టం జరిగినట్లు ఆ శాఖ ఎస్ఈ పాల్‌రాజు తెలిపారు. సూర్యాపేటలోని ఎస్ఈ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈదురుగాలులకు ఎల్టీ స్తంభాలు 192 ధ్వంసం కాగా ఇప్పటి వరకు 86 స్తంభాలు మార్చామన్నారు. 106 స్తంభాలను రెండ్రోజుల్లో మారుస్తామని చెప్పారు. 11 కేవీ విద్యుత్తు స్తంభాలు 124 కూలిపోయాయని, 60 స్తంభాలు మార్చగా మరో 64 స్తంభాలు మార్చాల్సి ఉందన్నారు. జిల్లాలో అకాల వర్షం, పిడుగుపాటుకు మూడు ఉపకేంద్రాలు తప్ప ఏవీ కూడా పని చేయలేదని, రాత్రి 10 గంటల వరకు మరమ్మతు చేపట్టి కరెంటు సరఫరాను పునరుద్ధరిం చామని చెప్పారు.

# ఓటేద్దాం..చలో చలో...

- ఓటేసేందుకు బయలుదేరిన నగరవాసులు
- విజయవాడ హైవేపై వాహనాల రద్దీ
- భారీగా ధరలు పెంచేసిన ప్రైవేట్ ట్రావెలర్స్
- బస్సుల కోసం కిటకిటలాడి బస్టాండ్లు

మొదటి పేజీ తరువాయి



వారాంతం,వరుస సెలవులు,పోలింగ్‌కు ఇంకా రెండు రోజులే టైం ఉండడంతో శనివారం వేకువజాము నుంచే జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జాం నెలకొంది. ఈ వాహనాలు విజయవాడ మీదుగా రాజమహేంద్రవరం, విశాఖ వైపు తరలివెళ్తున్నాయి. జాతీయ రహదారిపై రద్దీ నేపథ్యంలో నెమ్మదిగా కదులుతున్నాయి. మరోవైపు, హైదరాబాద్‌శివారు హయత్ నగర్ నుంచి అబ్దుల్లాపూర్ మెంట్ వరకూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. అటు,చౌటుప్పల్, పంతంగి టోల్ ఎలాజాల వద్ద కూడా పెద్ద సంఖ్యలో వాహనాలు బారులు తీరాయి. ఇప్పటికే అనేక మంది వెళ్లిపోగా.. మరికొందరు ఉదయం నుంచి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఎంజీబీఎస్ వద్దసొంతూళ్లకు ఓటు హక్కు వినియోగించు కోవడానికివెళ్తున్న వారితో బస్టాండ్ కిక్కిరిసిపోయింది. అయితే ఆర్టీసీ సరిపడా బస్సులు ఏర్పాటు చేయకపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట, మహబూబ్ నగర్, ఖమ్మం, కోదాడ మార్గాల్లో సరిపడా బస్సులు లేక ప్రయాణికుల ఇక్కట్లకు గురయ్యారు. నగరంలోని అన్ని బస్ స్టేషన్ల వద్ద ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంది. ఎంజీబీఎస్, జేబీఎస్, మియాపూర్, కేపీహెచ్‌బీ, కూకట్ పల్లి బస్టాండ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. వరసగా మూడురోజుల సెలవులు, ఓటు వినియోగం నేపథ్యంలో నగర వాసులు సొంతుళ్ల బాటపట్టారు. స్పెషల్ బస్సులు టైంకి రాకపోవడంతో ప్రయాణికులు గంటలకొద్దీ పడిగాపులుకాస్తున్న పరిస్థితి కనిపించింది. మరోవైపు ప్రైవేట్‌ట్రావెల్స్‌లో చార్జీలమోత మోగుతోంది. ప్రైవేట్ ట్రావెల్స్ రద్దీని తమకు అనుకూలంగా మార్చుకుంటూ.. క్యాష్ చేసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి ఏపీ,బెంగళూరు వెళ్లే వారికి అదనపు చార్జీలతో బాదుతున్నారు. దాదాపు 50శాతం టికెట్ రేట్లను ప్రైవేట్ ట్రావెల్స్ పెంచేశాయి. ఏసీ స్లీపర్ క్లాస్ బస్సులపై రూ.3 వేల వరకు చార్జీలను ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు పెంచేశారు. ఎన్నికల నేపథ్యంలో ఏపీలోఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆరాష్ట్రఓటర్లు స్వస్థలాలకు తరలి వెళ్తున్నారు. ఉద్యోగ, ఉపాధి రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడిన వారంతా అక్కడికి బయల్దేరడంతో రోడ్లన్నీ రద్దీగా మారాయి. సొంత వాహనాల్లో వెళ్లేవారితో హైదరాబాద్– విజయవాడ హైవేపై పలుచోట్ల ట్రాఫిక్‌జామ్ అవుతోంది. వారాంతం కావడం,పోలింగ్‌కు కేవలం రెండు రోజులే మిగిలి ఉండటంతో శనివారం వేకువజాము నుంచే హైవేపై భారీరద్దీ నెలకొంది. ఆయా వాహనాలు విజయవాడ మీదుగా రాజమహేంద్రవరం, విశాఖపట్నం వైపు వెళ్తున్నాయి. పెద్ద సంఖ్యలో వాహనాలురోడ్డుపైకి చేరుకోవడంతో పలుచోట్లనెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. దీంతో హైదరాబాద్ శివారు హయత్‌నగర్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ వరకు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది.

# ఓటింగ్‌లోనూ వారే ముందు

## దేశంలో మహిళా ఓటర్లదే పెద్ద సంఖ్య - ప్రతి ఎన్నికల్లోనూ వారే కీలకం



మొదటి పేజీ తరువాయి

పొదుపు సంఘాలకు రుణం అందజేస్తూ ఆకర్షిస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే కేంద్రంలో అధికారం చేపట్టే పార్టీకి మహిళ ఓటర్లు వెన్నెముకలా నిలుస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించింది. ఆ ఎన్నికల్లో పురుషుల ఓటింగ్ శాతం 67,02 శాతం ఉంది. అదే మహిళల ఓటింగ్ 67.18 శాతంగా ఉంది. 0.16 శాతం అతివల ఓటింగ్ ఎక్కువగా ఉంది. నిజానికి ఓటింగ్ శాతం కాస్త ఎక్కువే.. అయినప్పటికీ దేశ రాజకీయ చరిత్రలో ఒక విప్లవాత్మక మార్పునకు నాంది పలికింది. ఆ ఒరవడిని కొనసాగిస్తే మహిళల ఓటింగ్ శాతం క్రమంగా పెరుగుతోంది. దాంతో ప్రభుత్వం ఏర్పడటంలో మహిళా శక్తి కీలకంగా మారనుంది. 2019లో కొత్త మహిళా ఓటర్ల సంఖ్య 7.5 శాతం పెరిగింది. 438 మిలియన్ ఓటర్ల నుంచి 471 మిలియన్ల వరకు చేరింది. పురుష (ఓ౹ని) ఓటర్ల కన్నా ఐదు శాతం ఎక్కువగా నమోదైంది. ఇందులో 8.5 మిలియన్ల మంది కొత్తగా ఓటు హక్కు పొందారు. అలాగే ప్రతి వెయ్యి మంది పురుష ఓటర్లకు మహిళల సంఖ్య కూడా పెరిగింది.
926 మహిళల నుంచి 948 వరకు చేరింది. ఇలా దేశంలో మహిళల ఓటర్ల సంఖ్య పెరగడం నిశ్శబ్ద విప్లవంగా విశ్లేషకులు పరిగణి స్తున్నారు. 2014, 2019లో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడేందుకు మహిళల ఓటర్లు ముఖ్య పాత్ర పోషించారు. ఈ విషయాన్ని
యాక్సిస్ మై ఇండియా సర్వే సంస్థ తెలిపింది. 2019లో బీజేపీకి 46 శాతం మహిళలు ఓటు వేశారు. అదే పురుషుల ఓటు శాతం 44 శాతంగా ఉంది. అలా మోదీ ప్రభుత్వం మరోసారి ఏర్పడేందుకు మహిళలు వెన్నెముకగా నిలిచారని చెప్పొచ్చు.

# ఎక్కువ ఎంపిలు గెలిపిస్తే కేసీఆర్‌దే రాజ్యం...

## పార్లమెంటులో మన గళం వినిపించాలి - హుజారాబాద్ ప్రచారంలో కేటీఆర్ పిలుపు



మొదటి పేజీ తరువాయి

ఐదేండ్లలో బండి సంజయ్ గల్లీలో,ఢిల్లీలో ఎక్కడైనా కనిపించారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ కేంద్ర నిధులు తీసుకొచ్చారా అని నిలదీశారు. ప్రజల తరఫున పార్లమెంటులో గళం విప్పిన నాయకుడు వినోద్ కుమార్ అని చెప్పారు. బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా హుజూరాబాద్‌లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. అమిత్‌షా చెప్పులు మోయడం తప్ప సంజయ్ ఒక్కపనైనా చేశారా అని ఎద్దేవా చేశారు. కేంద్ర నిధులు రాబట్టే సత్తా వినోద్‌కు ఉందని తెలిపారు.కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ పై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. మత పిచ్చిఉన్నోడు..ఎంపీగా అవసరమా? అంటూఘాటు వ్యాఖ్యలు చేశారు. పదేళ్ల బీజేపీ పాలనలో ఒక్క అభివృద్ధి కూడా జరగలేదన్నారు. పదేళ్ళలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసిందని మండిపడ్డారు. మే11వ తేదీ శనివారం హుజురాబాద్ లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు.అయోధ్య గుడి కట్టినం ఓటయ్యాలని బీజేపీ నాయకులు అంటున్నారని.. మరి, కేసీఆర్ కూడా యాదాద్రి గుడి, ఆధునిక గుడులు, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని కేటీఆర్ చెప్పారు. హ్యాండ్లూమ్, పవర్ లూం బోర్డులను రద్దు చేశారని విమర్శించారు. రౌశిక్ రెడ్డి కోడిగిత్త లాగా అసెంబ్లీలో రేవంత్ రెడ్డికి చెమటలు పెట్టిస్తున్నాడని.. బండి ఏం పీకాడు.. అమిత్ షా చెప్పులు మోసుడు తప్ప అని దుయ్యబట్టారు. 5ఏళ్లు గాలితిరుగులు తిరిగినోడు, మతం పేరు మీద మ్యాజిక్ లు చేసేటోళ్లు ఎంపీగా అవసరమా? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో10 నుంచి 12 ఎంపీలను గెలిపిస్తే.. 6నెలల్లో రాష్ట్ర రాజకీయాలను శాసిస్తామని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ పాలన ఎలా ఉంది.. కాంగ్రెస్ పాలన ఎలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. ప్రలోభాలకు ప్రజలు లొంగవద్దని కోరారు. ఆరు గ్యారంటీల హామీ నెరవేర్చారా అని ప్రశ్నించారు. రూ.500 బోనస్ ఇస్తామన్న రేవంత్ హామీ ఏమైందని నిలదీశారు. రూ.2 లక్షల రుణమాఫీ అయ్యిందా.. తులం బంగారం వచ్చిందా అని అడిగారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాటం చేయాలని, అలా పోరాడే వ్యక్తులే పార్లమెంటుకు వెళ్లాలని చెప్పారు. పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు ఉంటేనే తెలంగాణకు రక్ష అని వినోద్ కుమార్ అన్నారు. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. మోదీతో కలిసి చంద్రబాబు, రేవంత్‌రెడ్డిలు హైదరాబాద్‌పై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దక్షిణ కాశీ వేములవాడ ఆలయ అభివృద్ధికి మోదీఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. తెలంగాణ సమస్యలపై కేంద్రంతో మాట్లాడని ఎంపీ బండి సంజయ్ అవసరమా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో వినోద్ కుమార్,హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలు కూడా పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ ముఖంలో భయం

## ఓటమి భయంలో బీజేపీ నేతలు
## మీడియా సమావేశంలో మంత్రి పొన్నం

మొదటి పేజీ తరువాయి

దేశంలో కాంగ్రెస్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని చెప్పారు. ప్రధాని మాటలు విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆరోపించారు. గత 10 ఏళ్లుగా కరీంనగర్‌కు కేంద్ర ప్రభుత్వం గాడిద గుడ్డు ఇచ్చిందని ఎద్దేవా చేశారు. 'ప్రసాద్' పథకం కింద వేములవాడ ఆలయానికి నిధులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇక్కడ ఒక్క విద్యాసంస్థనూ ఏర్పాటు చేయలేదని పొన్నం ప్రభాకర్ విమర్శించారు.
పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గ్రాఫ్ పడిపోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రధాని మోదీ పదేండ్ల పాలనలో దేశంలో శాంతి లేదని విమర్శించారు. దేశ సంపదను కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు ఎందుకు పంపిణీ చేస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని మతాలు, వర్గాలకు స్వేచ్ఛ ఉంటుందన్నారు. ప్రధాని మోదీ మాటలు చాలాఅభ్యంతరకరంగా ఉన్నాయన్నారు. అందుకే ఆయన మొహంలో భయం కనిపిస్తున్నదని విమర్శించారు. అద్వానీకట్టిన మెట్లపై వచ్చి



పీఠం ఎక్కారని చెప్పారు. పీవీగురించి మాట్లాడేఅర్హత మోదీకి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో అన్ని పనులు జరగాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండాలన్నారు. ఎన్నికల్లోగెలుపుకోసం బీజేపీ నాయకులు ఏదైనా చేస్తారని విమర్శించా రు.ఎన్నికలకోడ్ ముగియగానే హామీలుఅమలు చేస్తామన్నారు. రుణ మాఫీ, పెన్షన్ల పెంపు, రేషన్ కార్డులుజారీ చేస్తామని వెల్లడించారు.

# తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్‌వి అబద్ధాలు..: కేసీఆర్

మొదటి పేజీ తరువాయి

కానీ తమ ప్రభుత్వం వచ్చిన 4 నెలల్లో విద్యుత్ కోతలను పరిష్కరించామన్నారు. కాంగ్రెస్ సరూర్ నగర్ సభకు కనీసం 3 వేలమంది ప్రజలు కూడా హాజరు కాలేదన్నారు. కాంగ్రెస్ సభల్లో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలు తప్పడం లేదన్నారు. విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. హైదరాబాద్‌ను తాము పవర్ ఐలాండ్‌గా మార్చామన్నారు. కాంగ్రెస్ పాలనలో పరిశ్రమలు అన్నీ తరలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పక్కకు జరగగానే కరెంట్ కష్టాలు ఎందుకు ప్రారంభమయ్యాయని ప్రశ్నించారు. కష్టపడి బతికే కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందన్నారు.
పంద్రాగస్ట్ లోగా రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని... కానీ ఏ సంవత్సరం ఆగస్టో చెప్పాలని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ చేసినతప్పులే లోక్ సభ ఎన్నికల్లో ఆ పార్టీని కాటేస్తాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్నంత జోష్ కాంగ్రెస్ నేతల్లో ఇప్పుడు లేదన్నారు.చేనేత కార్మికులను ఆదుకోవడానికి బతుకమ్మ చీరల ఆర్డర్



ఇచ్చామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వారి బకాయిలు కూడా చెల్లించడం లేదన్నారు. తాను చేనేత కార్మికుల కోసం ఏదో వ్యంగ్యంగా మాట్లాడితే తనగొంతును 48 గంటలు బంద్ చేశార న్నారు. బీఆర్ఎస్ హయాంలో కరెంట్ పోతే వార్త అన్నట్లుగా ఉండేదన్నారు. వరికి బోనస్ మొత్తాన్ని ఇవ్వడం లేదన్నారు.

# కాంగ్రెస్ కొన్ని తప్పులు చేసింది

## ● వాటిని సరిదిద్దుకుంటాం: రాహుల్ ● లక్నోలో చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా చర్చ..!



మొదటి పేజీ తరువాయి

లఖ్నోలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో రాజ్యాంగం గురించీ మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాతలు కోరుకుంటున్న స్థాయిలో ఇది ప్రజలకు ఉపకరించడం లేదని అన్నారు. కుల వ్యవస్థ, రిజర్వేషన్ల ప్రస్తావనా తీసుకొచ్చారు. పుట్టక ముందే వాళ్ల భవిష్యత్ ఏంటో నిర్ణయించే ఆలోచనా విధానం పెరిగిపోతోందని, వాళ్లు ఏం చేయగలరో ఏం చేయలేరో ముందే డిసైడ్ చేసేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు రాహుల్ గాంధీ. పదవుల కోసం వెంపర్లాడే నేతలు ఎప్పటికీ రియాల్టీ ఏంటో అర్థం చేసుకోలేరని మండి పడ్డారు రాహుల్ గాంధీ.
కనీసంఎదుటి వాళ్లలో ఎంత సత్తా ఉన్నదీ అర్థం చేసుకోలేరని మండి పడ్డారు. 'కాంగ్రెస్ కొన్ని తప్పులు చేసింది. వాటిని సరిదిద్దుకోవాల్సి ఉంది. ప్రస్తుతరాజకీయాలకు అనుగుణంగా పార్టీవిధానంలో మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరమూ ఉంది. ఇక మన దేశంలో కుల వ్యవస్థగురించి మాట్లాడుకుంటే పుట్టక ముందే వాళ్ల భవిష్యత్‌ని నిర్ణయిం చేస్తున్నారు. కోట్లాది మంది ఇదే విధంగా ఆలోచిస్తున్నారు. అలాగే బతుకుతున్నారు. సమాజమే వాళ్ల ఫ్యూచర్‌ని డిసైడ్ చేసేస్తోంది. వాళ్లలో ఎంత సామర్థ్యం ఉన్నా అదంతా వృథా అయిపోతోంది. చాలా మంది ఈ పద్ధతిని మార్చేందుకు ప్రయత్నించారు. ఎదిరించి నిలబడ్డారని అన్నారు. నిజానికి ఈలోక్‌సభ ఎన్నికలు కాంగ్రెస్‌కి చావోరేవో లాంటివే. ఇప్పటికే ఉత్తరాదిలో పూర్తిగా పట్టు కోల్పోయింది

# అక్రమ రవాణాకు చెక్

సూర్యాపేట: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో తనిఖీలు ముమ్మరంగా చేపడుతున్నారు. అంతర్రాష్ట్ర, జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న నగదు,విలువైన ఆభరణాలు,ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకుంటున్నారు. అక్రమ రవా ణా, ప్రలోభాలుఅడ్డుకోవడం కోసం ఎఫ్ఎస్టీ(ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు), ఎస్ఎస్టీ (స్టాటిస్టిక్ సర్వైలెన్ బృందాలు) విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నాయి. వీరు స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం, ఇతర వస్తువులను గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తున్నారు. బాధిత వ్యక్తులు ఈ గ్రీవెన్స్ కమిటీకి సరైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకుంటే కమిటీ సభ్యులు పరిశీలించి తిరిగి అప్పగిస్తున్నారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా రూ.3,43,13,420 నగదును పట్టుకొని గ్రీవెన్స్ కమిటీకి అప్పగించారు. ఆధారాలతో దరఖాస్తు చేసుకున్నవారికి తిరిగి రూ.3,42,02,420లను వెంటనే అప్పగించారు. మిగతా రూ.1,11,000లను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెరిచిన బ్యాంకు ఖాతాలో గ్రీవెన్స్ కమిటీ సభ్యులు జమ చేశారు. వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న మద్యం, ఇతర మాదక ద్రవ్యాల విలువ రూ.50,16,250 ఉంటుంది. వీటిని సంబంధిత అధికా రుల సమక్షంలో ధ్వంసం చేశారు. పట్టుకున్న బంగారం విలువ రూ.1, 29,11,426 ఉండగా తిరిగి దరఖాస్తు చేసుకున్న బాధితులకు అప్పగించారు.

## సంపాదకీయం

ఆదివారం, మే 12, 2024

### ఎన్నికలకు అంత కాస్టినా

లోక్‌సభకు ఏడు దశలలో జరుగుతున్న ఎన్నికలలో దాదాపు 49.70 కోట్ల మంది స్త్రీ, 47.10 కోట్ల మంది పురుషులతో కలిపి మొత్తం 96.80 (దాదాపు ప్రపంచ జనాభాలో పది శాతం, 27 ఐరోపా సభ్యదేశాల ఉమ్మడి జనాభా కన్నా అధికం)ఓటర్లు పాల్గొననుండడం ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల వేడుక అనవచ్చు. 140 కోట్ల దేశ జనాభాలో దాదాపు 69% ఓటర్లున్నారు. 44 రోజుల పాటు ఏడు దశలలో కొనసాగే ఈ ఎన్నికలలో మొదటి దశలో 102 నియోజకవర్గాలలో ఏప్రిల్ 19న ప్రారంభమై వరుసగా ఏప్రిల్ 26న 89 నియోజకవర్గాలలో, మే 7న 94 నియోజకవర్గాలలో, 13న 96 నియోజకవర్గాలలో, 20న 49 నియోజకవర్గాలలో, 25న 57, జూన్ 1న 57 నియోజకవర్గాలలో ఏడవ దశతో ముగుస్తాయి. దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే 543 మంది లోక్‌సభ సభ్యుల కోసం ఎన్నికలు నిర్వహించడం అత్యధిక ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. 2019లో అర్హులైన ఓటర్లు 91.20 కోట్లు కాగా, 2024లో అది 96.80 కోట్లకు చేరింది. అర్హత కలిగిన ఓటర్ల సంఖ్య పెరుగుదల, కాలానుగుణంగా సాంప్రదాయ ప్రచార పద్ధతులతో పాటు సామాజిక మాధ్యమాలను ఆశ్రయించడం ఎన్నికల నిర్వహణ ఖర్చుల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా పేర్కొనవచ్చు. అధికారులు, సాయుధ సిబ్బందిని మోహరించడం నుండి పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు కొనుగోలు చేయడం, ఇండెలిబుల్ ఇంక్ వంటి ఇతర అవసరమైన పరికరాలను కొనుగోలు చేయడం, ఓటు హక్కు గురించి అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడంలాంటి వాటిపై భారత ఎన్నికల సంఘం భారీగా ఖర్చు పెడుతుంది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్' వెల్లడించిన సమాచారం ప్రకారం 2019లో 32 జాతీయ, రాష్ట్ర పార్టీలు ఉమ్మడిగా ఖర్చు చేసిన రూ. 2,994 కోట్లలో, రూ. 529 కోట్లను నేరుగా తమ తమ అభ్యర్థులకు అందించాయి. 2009 ఎన్నికలలో ఆరు జాతీయ పార్టీలకు చెందిన 388 లోక్‌సభ సభ్యులు రూ. 14.20 కోట్లు అందుకున్నట్లు, 2014 ఎన్నికలలో ఐదు జాతీయ పార్టీల నుండి గెలుపొందిన 342 అభ్యర్థులు ఉమ్మడిగా రూ. 75.60 కోట్లు అందుకున్నట్లు తమ డిక్లరేషన్ పత్రాలలో వెల్లడించినట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫారమ్స్ తెలిపింది. భారీ స్థాయిలో ఎన్నికల నిర్వహణకు వ్యయప్రయాసలతో పాటు ఖచ్చితమైన ప్రణాళిక అవసరం. 2019లో రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా, స్వాతంత్ర్యానంతరం అక్టోబర్ 25, 1951 నుండి ఫిబ్రవరి 21, 1952 వరకు 68 దశల్లో దేశంలో జరిగిన మొట్టమొదటి ఎన్నికలకు రూ. 10.45 కోట్లు, 2014 ఎన్నికలకు రూ. 3,870 కోట్లు ఖర్చయినట్లు ప్రభుత్వం తెలిపింది. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ప్రభుత్వం రూ. 50,000 కోట్లు వెచ్చించినట్లునట్లు సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ నివేదించింది. ఈ లెక్కన 2024 ఎన్నికలకు దాదాపు ఒక లక్షా ఇరవై వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఇందులో 20% ఎన్నికల నిర్వహణ కోసం భారత ఎన్నికల సంఘం, మిగతా 80 శాతం వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ప్రచారం కోసం ఖర్చు పెడతారని ఫస్ట్ పోస్ట్ సంస్థ తెలిపింది. 1951లో ఒక్కో ఓటర్ కోసం కేవలం 6 పైసలు వ్యయమవగా 2014లో అది రూ. 46కి పెరగడం పెరుగుతున్న ఆర్థిక భారాన్ని సూచిస్తుంది. సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ చైర్మన్ ఎన్ భాస్కరరావు బ్లూమ్‌బెర్గ్‌తో మాట్లాడుతూ ఎన్నికల ఖర్చులో ఎక్కువ భాగం సామాజిక మాధ్యమాల ప్రచారానికి కేటాయిస్తున్నట్లు చెప్పారు. భాస్కరరావు అభిప్రాయంతో ఏకీభవిస్తూ కొలంబియా యూనివర్సిటీ లెక్చరర్ సైమన్ చౌచర్డ్ ఓటర్లను ఆకర్షించడానికి రాజకీయ నాయకులు ఖర్చులకు ఏమాత్రం వెరవక వినూత్న పోకడలను ఆశ్రయిస్తున్నారన్నారు. విజయమే లక్ష్యంగా అభ్యర్థులు ఓటర్లకు డబ్బులు ఎరవేయడం, బహుమతులు ఇవ్వడంతో పాటు విభిన్న రకాల వస్తువులతో ప్రచారం చేస్తుండడంతో అవి విక్రయించే వ్యాపారులు కూడా లబ్ధి పొందుతున్నారు అని అన్నారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం 2019 లోక్‌సభ ఎన్నికలు పూర్తయినప్పటి నుండి ఇవిఎంల సేకరణ, నిర్వహణ వ్యయం గణనీయంగా పెరిగింది. ఎన్నికల తర్వాత తొలి బడ్జెట్‌లో కేంద్రం ఇందుకు గాను రూ. 25 కోట్లు కేటాయించగా ప్రస్తుత సంవత్సరపు బడ్జెట్‌లో, ఇవిఎంల కోసం తొలుత రూ. 1,891.8 కోట్లు, తదుపరి శీతాకాల సమావేశాల్లో రూ. 611.27 కోట్ల గ్రాంట్‌ల కోసం అదనపు డిమాండ్‌ను ప్రవేశపెట్టింది. పాలనాపరంగా ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బందికి వేతనాలతో పాటు వాలంటీర్లకు పారితోషికం, శిక్షణా తరగతులకు హాజరయ్యే వారికి కరువు భత్యం, ప్రయాణ ఖర్చులు చెల్లిస్తారు. సున్నితమైన పోలింగ్ బూత్‌ల వద్ద అవకతవకలు జరగకుండా సజావుగా పూర్తి పారదర్శకంగా జరిగేందుకు వీడియో రికార్డింగ్ చేయడం, ఎన్నికల అనంతరం ఇవిఎంలకు పకడ్బందీగా సీళ్లు వేసి పూర్తి బందోబస్తుతో ఎన్నికల లెక్కింపు తేదీ వరకు భద్రతా కేంద్రాలకు తరలించి అక్కడ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం, చివరిగా లెక్కింపు కేంద్రాలకు తరలించి అక్కడ ఓట్ల లెక్కింపు తరువాత ఫలితాలను వెల్లడించి గెలుపొందిన అభ్యర్థులకు ధృవీకరణ పత్రాలను అందచేయడానికి భారీ మొత్తంలో ఖర్చవుతుంది.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**- జిల్లాలో 144 సెక్షన్ అమలు**
**- ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే తీవ్ర చర్యలు**
**- జిల్లా ఎస్ పి అఖిల్ మహాజన్**

తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట : పార్లమెంట్ ఎన్నికల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని,శాంతియుత వాతావరణంలోఎన్నికలు. జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ప్రజలకు పిలుపు నిచ్చారు. శనివారం మండలంలోని రహింఖాన్ పేట్, రేపాక గ్రామాల్లో ప్రజలకు ఎన్నికల నిభందనల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 11 వతేది సాయంత్రం 6 గంటల నుండి13 వ తేది 6 గంటల వరకు ఎన్నికలు ముగిసేవరకు జిల్లాలో 144 సెక్షన్ అమలు లో ఉంటుందని నిబంధనలు అతిక్రమించి ప్రజలు గుంపులు ,గుంపులు గా ఉంటే తీవ్ర చర్యలు తప్పవని ఎస్పీ పేర్కొన్నారు, రాజకీయపార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలు,గుర్తులు ప్ల కార్డులు ప్రదర్శించడం నిషేధం అని,పోలింగ్ స్టేషన్ లకు 100 మీటర్ల పరిధిలో ఎవరు గుమికూడవద్దని,పోలింగ్ స్టేషన్ లోకి ఎవరు మొబైల్ ఫోన్ లు తీసుకవెళ్లవద్దని,అభ్యర్థులు 200 మీటర్ల వరకు మాత్రమే వాహనాలు తీసుకువెళ్ళడానికి అనుమతి ఉందని అన్నారు. సోషల్ మీడియా వేదిక ద్వారా ,రెచ్చగొట్టే,విద్వేష పూరిత సందేశాలు పంపుతూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు,పోలింగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న ఇండ్ల యజమానులు బయటి వ్యక్తులను ఎవరిని లోనికి అనుమతిస్తే ఇంటి యజమానులు బాధ్యత వహించాల్సి వస్తుందని పేర్కొన్నారు,ఇతర ప్రాంతాల నుండి ప్రచారానికి వచ్చిన వారెవరూ కూడా జిల్లాలో ఉండకూడదని అన్నారు .నిబంధనలన్ని తూచా తప్పకుండా పాటించి శాంతియుత వాతావరణం లో ప్ర జా స్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగేలా ప్రతి పౌరుడు సహకరించాలని కోరారు. ఎస్పీ వెంట రూరల్ సి ఐ సదన్ కుమార్, ఇల్లంతకుంట ఎస్ఐ రాజుగౌడ్ పోలీసు సిబ్బంది,రహీంఖాన్ పేట్, రేపాక గ్రామస్తులు పాల్గొన్నారు.



రేపాకలో ఎన్నికల నియమావళి,శాంతి భద్రతల పై ప్రజలకు అవగాహన కలిపిస్తున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



## ఎన్నికల సందర్భంగా పోలీసుల ఆంక్షలు




తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి: ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికల జరగనున్నందున సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ నుండి స్పష్టమైన ఆదేశాలు వెలువడ్డాయని బెజ్జంకి ఎస్సై కృష్ణారెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11 సాయంత్రం ఐదు గంటల నుండి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు 144 అమలులో ఉన్నదని, పోలింగ్ స్టేషన్ల వద్ద ఎవరూ కూడా గుంపులు గుంపులుగా వుండ వద్దని, పోలింగ్ స్టేషన్ కు 100 మీటర్ల పరిధిలో ఎవరు గుంపులు గుంపులుగా ఉండరాదన్నారు. ఓటు వినియోగించుకున్న వారు పోలింగ్ స్టేషన్ వద్ద ఉండటం నిషేధమని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లోనికి ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్లను అనుమతించ బడవని, 200 మీటర్ల పరిధి వరకు మాత్రమే అభ్యర్థులు వాహనాలు తీసుకొని పోవచ్చు అని తెలిపారు. సోషల్ మీడియా వేదికగా విద్వేషపూరితంగా రెచ్చగొట్టే విధంగా సందేశాలు పంపుతూ శాంతిభద్రతలకు, విఘాతం కలిగిస్తే కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు జిల్లా విడిచి తక్షణమే వెళ్ళిపోవాలన్నారు.

## ఓటింగ్ శాతాన్ని పకడ్బందీగా నమోదు చేయాలి

**- కలెక్టర్ అనురాగ్ జయంతి**



- ఇల్లంతకుంటలో ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

తెలంగాణ న్యూస్ క్యాపిటల్ సిరిసిల్ల
ఈ నెల 13 వ తేదీన లోక్ సభ ఎన్నికల ఓటింగ్ శాతాన్ని ఎప్పుటికప్పుడు పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో సిరిసిల్ల, వేములవాడ, ఏఆర్ఓలు, ఎన్నికల నోడల్ ఆఫీసర్స్, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఓటింగ్ శాతం నమోదు పై శనివారం వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడారు. టెక్నాలజీని వాడుకొని ఎన్నికల పోలింగ్ శాతాన్ని నిర్దేశించిన సమయం ప్రకారం నమోదు చేయాలని సూచించారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఉదయం, రాత్రి వేళలో ఉండేలా చూసుకోవాలని, ఇంటర్నెట్, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, జడ్పీ సీఈవో ఉమారాణి, డీఆర్డీవో శేషాద్రి, నోడల్ ఆఫీసర్ రఫీ, సీపీఓ శ్రీనివాసాచారి, ఏఓ రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ శాతాన్ని పకడ్బందీగా నమోదు చేయాలి

**- కలెక్టర్ అనురాగ్ జయంతి**

తెలంగాణ న్యూస్ క్యాపిటల్ సిరిసిల్ల
ఈ నెల 13 వ తేదీన లోక్ సభ ఎన్నికల ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో సిరిసిల్ల, వేములవాడ, ఏఆర్ఓలు, ఎన్నికల



నోడల్ ఆఫీసర్స్, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఓటింగ్ శాతం నమోదు పై శనివారం వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడారు. టెక్నాలజీని వాడుకొని ఎన్నికల పోలింగ్ శాతాన్ని నిర్దేశించిన సమయం ప్రకారం నమోదు చేయాలని సూచించారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఉదయం, రాత్రి వేళలో ఉండేలా చూసుకోవాలని, ఇంటర్నెట్, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, జడ్పీ సీఈవో ఉమారాణి, డీఆర్డీవో శేషాద్రి, నోడల్ ఆఫీసర్ రఫీ, సీపీఓ శ్రీనివాసాచారి, ఏఓ రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండారంలో రసమయి ప్రచారం




తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి
బెజ్జంకి మండలంలోని గుండారం గ్రామంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు వివరిస్తూ , మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరినారు. ఆయన శనివారం పలువురు బీఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి తాను చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, పార్లమెంటులో తెలంగాణ వాణి వినపడాలంటే కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలని కోరినారు . వినోద్ కుమార్ ది ప్రశ్నించే గొంతుకని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ బీఆర్ఎస్ అధ్యక్షులు కత్తి అంజయ్య ,ఎంపిటిసి ఎలుక లత , దేవయ్య పలువురు బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల ప్రచారం




తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి
బెజ్జంకి మండలం లోని చీలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కొరకు, జిల్లా అధ్యక్షుడు మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వం పెల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి శానగొండ శ్రావణ్ కుమార్, గంగాధర్ రామచంద్రం, శ్రీనివాస్ , మహేష్ఆధ్వర్యంలో ప్రచారం చేయడం జరిగింది.

# బిజెపి శ్రేణుల బైక్ ర్యాలీ

తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి
మండల కేంద్రం బెజ్జంకి నుండి భారతీయ జనతా పార్టీ కి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు శనివారం భారీ బైక్ ర్యాలీని నిర్వహించినారు. ర్యాలీని బెజ్జంకిలో మండల పార్టీ అధ్యక్షులు కొలిపాక రాజు జెండా ఊపి ప్రారంభించగా, బెజ్జంకి నుండి బయలుదేరిన బైక్ ర్యాలీ చిలాపూర్ పల్లి, చిలాపూర్, రేగులపల్లి, గుండారం, కల్లేపల్లి, గూడెం, బేగంపేట, లక్ష్మీపూర్ గ్రామాల మీదుగా బెజ్జంకి వరకు తిరిగి చేరుకుంది. ఈ బైక్ ర్యాలీలో బిజెపి కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, బోయిన్పల్లి అనిల్ రావు, ముష్కే మహేందర్, బుర్ర మల్లేశం, గైని రాజు, కచ్చు సంపత్, దొమ్మాటి రాములు, చిట్టి రామన్న, సంగ రవి, శీలం వెంకటేశం, వడ్లురి సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను నమ్మొద్దు .. కాంగ్రెస్ ను గెలిపించండి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అభివృద్ధి చేసిందేమి లేదని , రేపు జరిగే ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే ప్రజల కష్టాలన్నీ తీరుతాయని కాంగ్రెస్ నాయకులు ముస్కు ఉపేందర్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను ఆదరించి, ఆశీర్వదించి, అధిక మెజారిటీ గెలిపించాలని నాయకులతో కలిసి పలు గ్రామాల్లో తిరిగి ఓట్లను అభ్యర్థించారు. అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఉచిత బస్సు, రూ.10 రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంట్ బిల్లు గుండ్ల పల్లి లో ఉపాధి హామీ కూలీలకు అరటి పండ్లు పంపిణీ చేసి ఓట్లను అభ్యర్థించారు.కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై మండలంలో ప్రజలు కాంగ్రెస్ ను కోరుకుంటున్నారని, వెలిచాల గెలుపు ఖాయమని అన్నారు.నాయకులు బేతెల్లి రాజేందర్ రెడ్డి, ముల్కల మల్లేశం,బొల్లి రవీందర్, తమ్మన వేని కొమురయ్య, చాడ సతీష్ రెడ్డి, కాల్వ కొమురయ్య,వంగల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించండి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌కు మద్దతుగా మానకొండూర్ బిజెపి కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నగునూరి శంకర్ ల ఆధ్వర్యంలో శనివారంబైక్ ర్యాలీ నిర్వహించారు. మైలారం,ఖాసంపేట గ్రామాల గుండా మండల కేంద్రంలో బైక్ ర్యాలీ చేశారు. కాసింపేట గ్రామంలో బిజెపి నాయకులు ఏలేటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నమూనా ఈవిఎం మిషన్ తో కమలం పువ్వు గుర్తు పైన ఓటు వేయాలని ఇంటింట ప్రచారం చేశాడు. చివరి రోజు ఇంటింట ప్రచారం నిర్వహించి హిందువులకు మద్దతుగా ఉన్న బండి సంజయ్ ని గెలిపించాలని కోరారు. యువతకు మద్దతుగా బండి సంజయ్ పోరాటాలు చేశాడని తెలిపారు. బిజెపి పార్టీని గల్లి గల్లికి తీసుకెళ్లిన నాయకుడు బండి అని గుర్తు చేశారు. ఈ ప్రచారంలో అరికాంతం అనిల్ రెడ్డి, కుర్ర హరీష్, మచ్చ సాయి కృష్ణ, బుర్ర శ్రీనివాస్, మునిగంటి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైకులు బంద్....

## రాష్ట్రంలో ముగిసిన ఎన్నికల ప్రచారం

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగిసింది. గత నెల రోజులుగా సాగుతున్న ప్రచారానికి శనివారం బ్రేక్ పడింది. మైక్‌లు బంద్ అయ్యాయి. ఎన్నికలకు 48 గంటల ముందు సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగించాలన్న ఇసి ఆదేశాల మేరకు, అన్ని రాజకీయ పార్టీలు ప్రచారం ముగించాయి. రాష్ట్రంలో 144 సెక్షన్ విధించారు. సోమవారం(మే 13) ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుండగా, వచ్చేనెల 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాల బరిలో 525 మంది అభ్యర్థులు ఉన్నారు. 51 మంది మహిళా అభ్యర్థులు పోటీలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో 35,809 పోలింగ్ కేంద్రాల్లో 1,09,941 ఇవిఎం యూనిట్లు సిద్ధం చేశారు.



లోక్‌సభ ఎన్నికల్లో అన్ని స్థానాలకు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పోటీ చేస్తున్నాయి. అగ్రనేతలు, ముఖ్యనేతలతో పార్టీలు విస్తృత ప్రచారం నిర్వహించాయి. కార్నర్ మీటింగ్‌లు, రోడ్‌షోలు, బహిరంగ సభల్లో విస్తృతంగా ప్రచారాన్ని హోరెత్తించాయి. ప్రచార గడువు సాయంత్రంతో ముగియడంతో స్థానికేతరులు జిల్లాల నుంచి వెళ్లిపోవాలని అధికార యంత్రాంగం ఆదేశాలు జారీ చేసింది. సమస్యాత్మక ప్రాంతాలైన ఐదు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని 14 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో, సాయంత్రం 4 గంటలకే ఎన్నికల ప్రచారం ముగిసింది.

ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సిర్పూర్, ఆసిఫాబాద్ సెగ్మెంట్ పరిధిలో ప్రచారానికి బ్రేక్ పడింది. పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, వరంగల్ నియోజకవర్గంలోని భూపాలపల్లి, మహబూబాబాద్ పరిధిలోని ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం, ఖమ్మం పరిధిలోని కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో సాయంత్రం 4 గంటలకే ప్రచారనికి తెరపడింది. ప్రచారం ముగియగానే ఓటర్లను ప్రలోభపెట్టేందుకు రాజకీయ పార్టీలు సిద్ధమవుతుండటంతో ఎన్నికల కమిషన్ అప్రమత్తంగా ఉంటోంది. ప్రలోభాలు, హింసాత్మక ఘటనలపై నిఘా పెంచామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ ఇప్పటికే స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో వదంతులు, తప్పుడు ప్రచారంపై నిఘా కొనసాగుతోంది. అక్రమ మద్యం, డ్రగ్స్ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. సాయంత్రం 5 నుంచి ఈ నెల 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని ఇప్పటికే సీఈవో వికాస్‌రాజ్ ఆదేశాలు జారీ చేశారు.

# ఉపాధి హామీ కూలీలను ఓట్లు అభ్యర్థిస్తున్న ఎంపీపీ వెంకటరమణా రెడ్డి

### - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని భారీ మెజారిటీ తో గెలిపించండి: ఎంపీపీ వెంకటరమణా రెడ్డి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట:** పార్లమెంట్ ఎన్నికల్లో అధికార పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును భారీమెజార్టీ తో గెలిపించాలని ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణా రెడ్డి ప్రజలను కోరారు.పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా వెంకట్రావ్ పల్లె గ్రామంలో ఎంపీపీ ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి వారి యోగ క్షేమాలు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాల గురించి తెలియజేస్తూ దేశంలో కాంగ్రెస్ అధికారం లోకి వస్తే పాంచ్ న్యాయ్ లను అమలు పరచడం జరుగుంద ని కూలీలకు వివరించి చేతి గుర్తుకు ఓటు వేసి రాజేందర్ రావును గెలిపించాలని కోరారు.అదేవిధంగా గా గ్రామంలో మాజీ ఎంపీటీసీ కేశవేని రాజేశం, ,బుర్ర కనకయ్య,నర్సయ్య,మల్లయ్య,,కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రావును గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు అదేవిధంగా కండికట్కూర్ ,తాళ్లపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని అధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు.



ఈ ప్రచారంలో కాంగ్రెస్ మండల మహిళా ప్రధాన కార్యదర్శి వెలిచాల జ్యోతి, పసుల లక్ష్మి, తాళ్ళపల్లి పద్మ, దొమ్మాటి పద్మ, భాగ్యవ్వ, లావణ్య, సుభద్ర, మహేందర్ రెడ్డి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని కోరేవారు కాంగ్రెస్ కు ఓటు వేయండి

### - మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ తిమ్మాపూర్ (బెజ్జంకి):** ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో అభివృద్ధి కోరిక కోరుకునే వారందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు ఓటు వేసి గెలిపించాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఆయన శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ , బిజెపిలకు ఓటు వేస్తే వ్యర్థమని, వారికి లోపాయి కారి ఒప్పందం కుదిరిందని ఆరోపించారు. గత పది సంవత్సరాల బిజెపి పాలనలో తెలంగాణకు ఒరిగింది ఏమీ లేదని, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉందని, ఆయన ఎద్దేవా చేశారు. గతంలో ఓడిన బీఆర్ఎస్ మళ్లీ ఓట్ల కొరకు ఎలా వస్తుందో వారికే తెలియాలి అన్నారు. బిజెపి, బీఆర్ఎస్ రెండు పార్టీలు అంతర్గతంగా ఒక్కటేనని, బిజెపిని గెలిపించి బీఆర్ఎస్ లబ్ధి పొందాలని ఎదురుచూస్తుందన్నారు. దేవుడి పేరుతో ఓట్లు అడిగితే ఎవరూ వేయరని, అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీ వస్తుందని, అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరినారు. బేటి బచావో..... బేటి పడావో అనే నినాదం పేరుకు మాత్రమేనని, బిజెపి వారు మహిళలకు పెద్దగా చేసింది ఏమీ లేదని తేల్చి చెప్పారు . నల్లధనం పేరుతో పలువురితోపాటు, రైతులను కూడా బిజెపి మోసం చేసిందని , రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయంగా పనిచేస్తుందని చెప్పుకున్నారు. కార్మికుల, కర్షకుల కొరకు ప్రత్యేక పథకాలను, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనయే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎజెండాగా తీసుకుందని చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో వెలిచాల రాజేందర్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరినారు. ఈ సమావేశంలో సిఐటి పార్టీ కరీంనగర్, సిద్దిపేట జిల్లాల కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, మంద పవన్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొరపల్లి రమణా రెడ్డి , తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్ ఎల్ గౌడ్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న కోడెలకు పశుగ్రాసం అందజేత

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** గన్నేరువరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వేములవాడ దేవస్థాన గోశాలకు శనివారం ఉచితంగా పశుగ్రాసాన్ని అందజేశారు. లయన్ జీల ఎల్లయ్య పశుగ్రాసాన్ని తన సొంత ఖర్చులతో తీసుకెళ్లి వేములవాడలోని రాజన్న కోడలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంతాల కొండల్ రెడ్డి, జిల్లా లియో కోఆర్డినేటర్ బూర శ్రీనివాస్, కార్యదర్శి బూర రామకృష్ణ, కోశాధికారి మీసాల ప్రభాకర్, కాంతాల కిషన్ రెడ్డి, తేళ్ల భాస్కర్, తేల రవీందర్, బుర్ర మల్లేశం గౌడ్, కిష్టారెడ్డి, ఘర్షకుర్తి అంజయ్య, న్యాత రమేష్ తదితరులు పాల్గొన్నారు



# హోరెత్తిన తెలంగాణం!

## ప్రచారానికి వచ్చిన మహామహులు

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడింది. ఇప్పటికే రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని 13 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకే ప్రచారం ముగిసింది. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన ఆసిఫాబాద్, సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మైకులు మూగపోయాయి. మిగిలిన 106 నియోజకవర్గాల్లో సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగియనుంది. రాష్ట్రంలోని మొత్తం 17 లోక్‌సభ నియోజకవర్గాలతోపాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నికకు ఏర్పాట్లు జరిగాయి.

**17లోక్‌సభ స్థానాలు.. 625 మంది అభ్యర్థులు**

నాలుగో విడతలో భాగంగా జరిగే పోలింగ్‌లో తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాల్లో 625 మంది రంగంలో ఉన్నారు. సికింద్రాబాద్ నుంచి అత్యధికంగా 45 మంది బరిలో ఉన్నారు. ఆ తర్వాత మెదక్ నుంచి 44 మంది.. చేవెళ్ల నుంచి 43మంది బరిలో ఉన్నారు. పెద్దపల్లి నుంచి 42, కరీంనగర్ నుంచి 28, నిజామాబాద్ నుంచి 29, మహబూబ్ నగర్ నుంచి 31, నాగర్ కర్నూల్ నుంచి 19, నల్గొండ నుంచి 22, భువనగిరి నుంచి 39, వరంగల్ 40, మహబూబాబాద్ 23, ఖమ్మం నుంచి 35, హైదరాబాద్ లోక్ సభ సీటు నుంచి 30, మల్కాజ్‌గిరి 22, జహీరాబాద్ నుంచి 19, ఆదిలాబాద్‌లో అతి తక్కువగా 12 మంది బరిలో ఉన్నారు. 17లోక్ సభ సీట్లలో ఆదిలాబాద్, మహబూబాబాద్ ఎస్టీ రిజర్వ్ నియోజకవర్గాలు.. కాగా, అన్ని స్థానాల్లో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేస్తున్నాయి. ఎంఐఎం ఒక్క హైదరాబాద్‌లోనే పోటీలో ఉంది.

**కాంగ్రెస్ తరుపున అగ్రనేతలు..**

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వం ముఖ్యమంత్రి, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కేంద్రంగానే కొనసాగింది.. 57 రోజుల పాటు సాగిన ప్రచారంలో రేవంత్ ఏకంగా అన్ని లోక్ సభ స్థానాలలో ప్రచారం నిర్వహించారు.. రోడ్ షోలు, కార్నర్ మీటింగ్స్‌తో హోరెత్తించారు.. మొత్తం ఆయన 47 సభలలో పాల్గొనడం విశేషం.. ఇక రాహుల్ గాంధీ, ప్రియాంకా సైతం నాలుగు సార్లు ప్రచారానికి వచ్చారు. చివరి రోజున ప్రియాంకా , రేవంత్ రెడ్డి లు పటాన్ చెరు, తాండూరు, కామారెడ్డిలో ప్రచారం నిర్వహించి ప్రచారానికి ముగింపు ఇచ్చారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే సైతం ప్రచారంలో పాలుపంచుకున్నారు.



**మోదీ, అమిత్ షా ప్రచారం**

తెలంగాణలో స్థానిక నేతలకు మద్దతుగా స్వయంగా మోదీ, అమిత్ షా రంగంలోకి దిగారు. కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల్లోని బీజేపీ ముఖ్యమంత్రులు ప్రచారపర్వంలో పాల్గొన్నారు.. 14 రోజుల్లో మోదీ ఏకంగా 12 సభల్లో పాల్గొవడం విశేషం. హైదరాబాద్‌లో శుక్రవారం రోడ్ షో నిర్వహించి నేతలలో జోష్ నింపారు.. ఇక చివరి రోజు అమిత్ షా వికారాబాద్, వనపర్తి సభలలో ప్రసంగించి ప్రచార ఘట్టానికి స్వస్తి పలికారు.

**ఉద్యమనేత కేసీఆర్ పోరుబాట..**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిని మరిచిపోయేలా.. లోక్‌సభలో అత్యధిక సీట్లు గెలవాలని లక్ష్యంగా నిర్ణయించుకున్న బీఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని ఉధృతంగా నిర్వహించింది. ఉద్యమనేత కేసీఆర్ పోరుబాట పేరుతో ఏకంగా 17 రోజుల పాటు బస్సు యాత్ర చేశారు. రోజుకు రెండు లేదా మూడు చోట్ల రోడ్ షో, కార్నర్ మీటింగ్ నిర్వహించి పార్టీలో జోష్ నింపారు. ఇక.. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మరో ముఖ్య నేత హరీశ్‌రావు ప్రచార బాధ్యతలను పంచుకున్నారు. ఈ ఇద్దరు కలిసి 80కి పైగా మీటింగ్‌లలో పాల్గొని నేతలలో ఉత్తేజం నింపారు.

**లక్షకుపైగా ఈవీఎంలు**

ప్రచార పర్వానికి తెరపడటంతో పోలింగ్ ప్రక్రియకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. 13న ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్ జరగనుంది. రాష్ట్రంలోని మొత్తం 3.32 కోట్ల మంది ఓటర్ల కోసం 35,809 పోలింగ్ కేంద్రాల్లో 1,09,941 బ్యాలెట్ యూనిట్లు, 50,135 వీవీప్యాట్‌లు, 44,906 కంట్రోల్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారు. 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో 50 మంది మహిళలు సహా మొత్తం 625మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.